
సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం । 9 । జూన్ । 2024



నేత్ర పర్వం.. నిత్య కల్యాణం

సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు.

8లో



ఘనంగా తులసీదళార్చన

విశాఖ నగరంలో కొలువుదీరిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీ దళార్చన నిర్వహించారు.

8లో



అలరించిన సంగీత విభావరి

విశాఖ: ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆహూతులను ఉర్రూతలూగించింది.

న్యూస్‌రీల్

ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలి

- పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు సూచన

సాక్షి,పాడేరు: మోదకొండమ్మతల్లి ఉత్సవాలను ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఉత్సవ, ఆలయ కమిటీలను కోరారు. శనివారం అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన ఆయనకు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికింది. అనంతరం ఆయన అమ్మవారికి పూజలు చేశారు. ఉత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఉత్సవాలకు సంబంధించిన జెండాలను ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వరరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్భ నరసింగరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొట్టగుల్లి రామారావు, తమర్భ ప్రసాద్‌నాయుడు, కె.వెంకటరమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

14 నుంచి ఎర్రగొండమ్మ తల్లి ఉత్సవాలు

- నాలుగు రోజులపాటు నిర్వహణ
- గుర్రపు పందాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు



ఎర్రగొండమ్మ తల్లి

కొయ్యూరు: నడింపాలెం–శరభన్నపాలెం మధ్య వెలసిన శ్రీశ్రీశ్రీ ఎర్రగొండమ్మ తల్లి ఉత్సవాలను ఈ నెల 14 నుంచి 17 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తామని ఆలయ కమిటీ శనివారం తెలిపింది. దీనిలో బాగంగా ఈనెల 17న ఎటపాక పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో గుర్రపు పోటీలను నిర్వహిస్తామని జి.మహేష్ తెలిపారు. మొదటి బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, తృతీయ బహుమతిగా రూ.20వేలు ఇస్తారన్నారు. నాలుగు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్టు తెలిపారు. దీనిలో బాగంగా 14న డ్యాన్స్ మస్తీ డ్యాన్స్, 15న విజయనగరం, హైదరాబాద్ వారితో చిరంజీవి మిమిక్రీ షో ఉంటుందని పేర్కొన్నారు.16న ఘటాల ఊరేగింపు, పల్సర్ బైక్ ఝాన్సీ నృత్యాలు,17న ఢీ గణిశ్రీ, ముంబై గరల్స్ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

టికెట్ చెకింగ్ సిబ్బందికి బాడీఓర్న్ కెమెరాలు



బాడీఓర్న్ కెమెరాలు అందుకున్న కమర్షియల్ సిబ్బందితో డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్

తాటిచెట్లపాలెం: ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ పరిధిలోని టికెట్ చెకింగ్ సిబ్బందికి బాడీఓర్న్ కెమెరాలు అందజేశారు. పారదర్శకంగా విధుల నిర్వర్తించేందుకు గానూ ఈ కెమెరాలు ఉపయోగపడనున్నాయి. వాల్తేర్ డివిజన్‌లో గల కమర్షియల్ సిబ్బందికి ఈ కెమెరాలను డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. రైళ్లలో, రైల్వేస్టేషన్లలో జరిగే వివిధ కార్యకలాపాలను కూడా ఈ కెమెరాలలో బంధించడం జరుగుతుంది. ప్రయాణికుల భద్రత, టికెట్ తనిఖీ సిబ్బంది ఎటువంటి అవినీతి అక్రమాలకు అవకాశం లేకుండా, వేగవంతంగా సేవలందించేందుకు ఈ కెమెరాలు ఉపయోగపడనున్నాయి. త్వరలోనే వీటిని మరింత మంది సిబ్బందికి అందజేయనున్నట్లు డీఆర్‌ఎం తెలిపారు.

వెబ్ ఆప్షన్ల నమోదు ప్రారంభం

మురళీనగర్: పాలిటెక్నిక్ ప్రవేశాల కౌన్సెలింగ్‌లో భాగంగా శనివారం వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ మొదలైంది. శుక్రవారం నుంచే వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ.. సాంకేతికత సమస్య వల్ల సాయంత్రం వరకు వెబ్‌సైట్ తెరుచుకోలేదు. శనివారం ఉదయానికి సైట్ పనిచేయడంతో ఎక్కువ మంది విద్యార్థులు వారి ర్యాంకుల ప్రకారం తమకు నచ్చిన కాలేజీల్లో కోర్సులను ఎంపిక చేసుకున్నారు. కంచరపాలెం పాలిటెక్నిక్ కళాశాల, గైస్, పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాలలోని హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవడానికి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారు. వీరికి సిబ్బంది సహకరించి, వారి ఎంపిక చేసిన కాలేజీలకు ఆప్షన్లు పెట్టారు. ఈ నెల 6తో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ గడువు ముగిసినప్పటికీ.. కొత్తవారి సర్టిఫికెట్లను శనివారం కూడా పరిశీలించారు.






విద్యుత్ దీపాలంకరణలో మెరిసిపోతున్న అమ్మవారి ఆలయం, పాడేరు పట్టణంలో ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాల సెట్టింగులు

మోదమ్మ జాతర చూసొద్దాం



ప్రత్యేక అలంకరణలో మోదకొండమ్మ తల్లి



విద్యుత్ దీపాలంకరణలో మోదకొండమ్మ తల్లి ఆలయం



అమ్మవారి ఉత్సవ జెండాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్ల భాగ్యలక్ష్మి

- నేటి నుంచి మూడు రోజులు జాతర ఉత్సవాలు
- ముస్తాబైన పాడేరు
- ఏర్పాట్లు పూర్తిచేసిన ఉత్సవ కమిటీ
- తెలుగు రాష్ట్రాల నుంచి తరలిరానున్న భక్తజనం

సాక్షి,పాడేరు: తెలుగు రాష్ట్రాల్లో భక్తుల నీరాజనం అందుకుంటున్న పాడేరులోని మోదకొండమ్మతల్లి ఉత్సవాలు ఆదివారం నుంచి ఈనెల 11వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు ఉత్సవ కమిటీ, అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. దీనిలో భాగంగా అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారి మూలవిరాట్‌కు రంగులు వేయించారు. విగ్రహాన్ని బంగారు అభరణాలు, పూలదండలతో అలంకరించారు. అలాగే మెయిన్ రోడ్డులోని సతకంపట్టు వద్ద ప్రత్యేక మండపాన్ని నిర్మించారు. ఉత్సవాలు ఆదివారం ఉదయం ఐదు గంటల నుంచి ప్రారంభమవుతాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహం, పాదాలు, ఇతర ఇత్తడి ఘటాలను పాడేరు పురవీధుల్లో ఊరేగించి, మెయిన్‌రోడ్డులోని సతకంపట్టు వద్ద ప్రతిష్టించి ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. కలెక్టర్ విజయసునీత,జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జేసీ భావన వశిష్ట, ఐటీడీఏ పీవో అభిషేక్, సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డి, పాడేరు ఇన్‌చార్జి ఏఎస్పీ (అడ్మిన్)శివకిషోర్, పాడేరు ఏఎస్పీ ధీరజ్, అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజరాణి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు,అరకు ఎమ్మెల్యేలు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, రేగం మత్స్యలింగం, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మిలకు ఉత్సవాలకు హాజరవుతారు. ఉత్సవాల మూడు రోజులు పాడేరు పట్టణంలో సాయంత్రం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలను ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసింది.

పటిష్ట బందోబస్తు

పాడేరు : మోదకొండమ్మ ఉత్సవాల సందర్భంగా సుమారు 750 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. వంతాడపల్లి చెక్ పోస్టు, నక్కలపుట్టు, సెయింటాన్స్ స్కూల్ జంక్షన్, తలారిసింగి, చింతలవీధి, పట్టణంలోని సుండ్రుపుట్టు జంక్షన్, అమ్మవారి గుడి, సినిమా హాల్ సెంటర్, మెయిన్ బజార్, సతకం పట్టు తదితర ప్రదేశాల్లో బందోబస్తు పాయింట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బందోబస్తు సిబ్బందితో పాడేరు ఏఎస్పీ ధీరజ్ సమావేశం నిర్వహించారు. పలు సలహాలు, సూచనలు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను కేటాయించారు. ఎక్కడికక్కడ డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు చేపట్టనున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతవరణంలో అమ్మవారిని దర్శించుకునేలా పోలీసులు, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జాతరలో ఎటువంటి అల్లర్లు, గొడవలకు తావులేకుండా ప్రణాళికపరంగా చర్యలు తీసుకున్నామని ఏఎస్పీ ధీరజ్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పాడేరు సీఐ నవీన్‌కుమార్, ఎస్‌బీ సీఐ హిమగిరి, పాడేరు ఎస్‌ఐ లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.




ఉత్సవాల బందోబస్తుకు హాజరైన పోలీసు బలగాలు, బందోబస్తు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న పాడేరు ఏఎస్పీ ధీరజ్



ఉత్సవాలకు ఏర్పాటుచేసిన సతకంపట్టు



మొక్కులు చెల్లించుకునేందుకు ఘటాలు

మెరుగైన వైద్యసేవలు అందించాలి

డీసీహెచ్ఎస్ కృష్ణారావు



నూతనంగా నిర్మించిన ప్రసూతి, శిశు ఆరోగ్య విభాగం భవనాన్ని పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్



కోతులగుట్టు సీహెచ్‌సీలో వైద్యులకు సూచనలు ఇస్తున్న డీసీహెచ్ఎస్ కృష్ణారావు



చింతూరు ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ కృష్ణారావు

రంపచోడవరం: స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీసీహెచ్ఎస్ కృష్ణారావు తెలిపారు. ఏరియా ఆస్పత్రిని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి రికార్డులను తనిఖీ చేశారు. వార్డులు సందర్శించి రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. బ్లడ్ బ్యాంకు గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆస్పత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ప్రసూతి విభాగం భవనాన్ని పరిశీలించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు గురించి ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. కె లక్ష్మి నుంచి తెలుసుకున్నారు.

కూనవరం: మండలంలోని కోతులగుట్ట సీహెచ్‌సీని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త(డీసీహెచ్ఎస్) డాక్టర్ కృష్ణారావు శనివారం సందర్శించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికారాదన్నారు. జనరేటర్‌కు కావలసిన డీజిల్ ఉంచుకోవాలని, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేత, డెర్మటాలజిస్ట్ శేసిరెడ్డి, డాక్టర్ వివేక్, సుభాష్, హెడ్ నర్స్ బొజ్జి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

చింతూరు: వరదల సమయంలో డివిజన్ పరిధిలోని మండలాల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యసిబ్బంది కృషి చేయాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ కృష్ణారావు సూచించారు. శనివారం ఆయన చింతూరు ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. వైద్య సేవల గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా వైద్యసిబ్బంది విధులు నిర్వహించాలని కోరారు. అత్యవసర మందులు ముందుగానే జిల్లా డ్రగ్‌స్టోర్ నుంచి అన్ని రప్పించుకోవాలని, వైద్యసేవలు అందించేందుకు ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన ఏరియా ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్‌తో పాటు వివిధ విభాగాలను, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవీ.కోటిరెడ్డి, వైద్యనిపుణులు రమణారావు, శశికళ, సాయికిషోర్, కౌశిక్, జ్యోతిప్రియ, వైద్యులు భరద్వాజ్, స్పందన పాల్గొన్నారు.

ఘనంగా కోయ చరిత్ర సదస్సు



కోయచరిత్ర సదస్సులో పాల్గొన్న ఆదివాసీ పూజారులు, సంఘాల నాయకులు

చింతూరు: కోయ చరిత్ర (పూర్భం)తోనే సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు కాపాడబడతాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు వెంకటేష్ అన్నారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్, కోయ, గోండి ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం చింతూరులో డివిజన్ స్థాయి కోయచరిత్ర(పూర్భం) మొదటి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలోని గ్రామాలకు చెందిన పూజారులకు దేవాదాయ శాఖ నుంచి గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. ఏజన్సీలోని నిరుద్యోగులకు ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం తేవాలని, ముంపు మండలాలు కలిపి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ పూజారులు తుర్రం రాజయ్య, ఉయికా రాజులు, దుమ్మిరి బ్రహ్మయ్య, కన్నయ్య, రాజులు, వీరయ్య, శ్రీను, బాలరాజు పాల్గొన్నారు.

తునికాకు కార్మికులకు బోనస్ చెల్లించాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

రంపచోడవరం: నియోజకవర్గంలోని తునికాకు కార్మికులకు 2014 నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను చెల్లించి న్యాయం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. రంపచోడవరంలో శనివారం సీపీఎం పార్టీ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయినప్పటి నుంచి తునికాకు కార్మికులకు శ్రమకు తగిన ఫలితం రావట్లేదని తెలిపారు. ఒకొక్క కుటుంబానికి రూ. 50 వేల నుంచి రూ.లక్ష వరకు బోనస్ రావాల్సి ఉందన్నారు. విడిపోయిన తెలంగాణలో ఇప్పటికే చెల్లించడం జరిగిందన్నారు. ఆంధ్రాలో చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై చీఫ్ కన్జర్వేటర్‌ను కలిసి వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లోతా రామారావు, జిల్లా కార్యదర్శి కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మట్ల వాణిశ్రీ, నాయకులు పూనెం సత్యనారాయణ, వెంకట్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరరాజుకు ఘన సత్కారం




పాడేరు ఎమ్మెల్యేగా ఎన్నికైన విశ్వేశ్వరరాజును అభినందిస్తున్న చింతపల్లి, పాడేరు మండలాల వైఎస్సార్‌సీపీ నేతలు

పాడేరు : పాడేరు అసెంబ్లీకి వైఎస్సార్‌సీపీ తరఫున పోటీచేసి విజయం సాధించిన మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఐదు మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు శనివారం పాడేరు తరలి వచ్చారు. వీఆర్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో విశ్వేశ్వరరాజుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయంతో గిరిజనులంతా వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నారని, ఉంటారని మరోసారి రుజువు చేశారని పేర్కొన్నారు. తనను నమ్మి పార్టీ టికెట్ కేటాయించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి జీవితాంత రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా శ్రీవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం



ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



స్వామి వారికి వస్త్రాలు సమర్పిస్తున్న ఆలయ అధికారులు

రంపచోడవరం: ఇక్కడికి సమీపంలోని టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఆలయ అధికారి నారాయణరాజు, అర్చకులు, వేదపండితులు, తిరుమల నుంచి వచ్చిన రుత్వికులు, వేదపండితులు బాలాజీ దీక్షతులు ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా నిత్య పూజ కైంకర్యాలు, విశేష పూజలు, హోమాలు, స్వామి వారికి, అమ్మవారికి అభిషేకాలు, తిరుకల్యానం జరిపించారు. ఆరాజమహేంద్రవరానికి చెందిన భక్తులు వెండి ఆభరణాలు, మూల విరాట్‌కు లక్ష్మీ హారం, రంపచోడవరం భక్తులు ఉత్సవ మూర్తికి వెండి యజ్ఞోపవీతం సమర్పించారు. అన్న సమారాధన, ప్రసాదాలు అందజేశారు.

క్లుప్తంగా

ఘనంగా తులసీదళార్చన

డాబాగార్డెన్స్ (విశాఖ): నగరంలోని బురుజుపేటలో కొలువుదీరిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వహించారు. అమ్మవారికి ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. అమ్మవారి త్రికాల పంచామృతాభిషేక సేవలో ఉభయదాతలు పాల్గొన్నారు. సహస్ర తులసీదళార్చనలో పాల్గొన దలచే భక్తులు రూ.1,500, త్రికాల పంచామృతాభిషేక సేవలో పాల్గొనే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొన వచ్చని ఆలయ కార్యనిర్వహణాధికారి పి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకునే భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నెంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్0806081లో చెల్లించవచ్చన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులరెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారులు కె.తిరుమలేశ్వరరావు, వెంపలి రాంబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేత్ర పర్వం.. నిత్య కల్యాణం


పాల్గొన్న ఉభయదాతలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శనివారం నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి,శ్రీదేవి, భూదేవిలను అధిష్ఠంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం,జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో స్వామివారి నిత్యకల్యాణాన్ని నేత్ర పర్వంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి అక్షింతలు, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు.

గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

అల్లిపురం: నోవాటెల్ ఎదురుగా ఉన్న బీచ్‌కు శనివారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం కొట్టుకువచ్చిందని మహారాణిపేట పోలీసులు తెలిపారు. ఆ యువకుడి వయసు సుమారు 30 ఏళ్లు ఉంటుంది. నలుపు రంగు టీషర్టు వేసుకుని ధరించి ఉన్నాడు. ఛామనచాయ రంగులో ఉన్న అతని కుడిచేతిపై ఇంగ్లిష్‌లో జై శ్రీ శ్యామ్ అని పచ్చబొట్టు ఉంది. ముఖంపై మానిన గాయాలు ఉన్నాయి. మెడలో దారంతో వెండి ఆంజనేయస్వామి లాకెట్, కుడి చేతికి ఉంగరం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 94407 96010, 83310 41628, 0891-2746866కు సమాచారం ఇవ్వాలని కోరారు.

- ఖరీఫ్‌లో విష సర్పాలతో జాగ్రత్త
- వానాకాలంలో పంట పొలాల్లో ఎక్కువగా పాముల సంచారం
- రైతులు అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో యాంటీ స్నేక్ వీనమ్ ఇంజక్షన్లు



కాటేసే కాలం..

సాక్షి, అనకాపల్లి:

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. వానాకాలం ప్రారంభంలో విషసర్పాల బెడద ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు గతంలో పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయిన సందర్భాలున్నాయి. ప్రస్తుతం రైతులు ఎక్కువగా పొలాల్లో గడుపుతారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఈనెల నుంచి సెప్టెంబరు వరకు పాములు, ఇతర విష కీటకాల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. గతేడాది జిల్లాలో 1000 మంది రైతులకు పైగా పాముకాటుకు గురయ్యారు. వీరిలో 15 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు.

ఈ జాగ్రత్తలు పాటించాలి..

పొలాల గట్ల మీద వెళ్లేటపుడు కర్ర చప్పుడు చేస్తూ నడవడం మంచిది. రాత్రి పూట పొలాలకు నీరు కట్టడానికి వెళ్లినప్పుడు టార్చిలైట్ తీసుకువెళ్లాలి. ధాన్యపు గాదెలు, గడ్డివాములు ఉండే చోట ఎలుకలు తిరుగుతాయి. తడిగా ఉంటే కప్పలు.. వాటిని తినడానికి పాములు చేరతాయి. అలాగే తేళ్లు వంటి ప్రమాదకర ప్రాణులు తిరుగాడే ఆస్కారముంది. ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉండాలి. ఎక్కువగా పాములు పొదల్లోనే ఉంటాయి. గోడల పక్కన చేరతాయి. చీకట్లో బయటకు వెళ్తే తప్పనిసరిగా చెప్పులు వేసుకోవాలి.

పాము కాటు లక్షణాలు

పాముకాటుకు గురైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఆందోళన చెందితే గుండెపోటుకు గురయ్యే ప్రమాదముందని పేర్కొంటున్నారు. ప్రథమ చికిత్సలో భాగంగా పాము కాటు వేసిన చోట కట్టు వేయాలి. వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్లాలి.

- పాము కాటు వేసిన ప్రదేశంలో కోరల గాయం స్పష్టంగా కనిపించి, నొప్పి తీవ్రంగా ఉంటుంది.
- నొప్పి క్రమంగా పైకి వ్యాపిస్తూ తిమ్మిరిగా అనిపిస్తుంది.
- పాక్షిక పక్షవాతం కారణంగా నాలుక మందమైనట్టు, గొంతు కండరాలు బిగుసుకున్నట్టు గొంతులో ఏదీ దిగని పరిస్థితి తలెత్తవచ్చు.
- కళ్లు మగతగా, శరీరం మత్తుగా ఉండి స్పృహ కోల్పోవచ్చు.

అన్ని పాములు ప్రమాదకరం కాదు

పాముల్లో చాలా వాటికి విషం ఉండదు. కట్లపాములే ప్రమాదకరమైన సర్పజాతులు. వాటితోనే ఎక్కువ ప్రమాదముంటుంది. సాధారణంగా 50 శాతం పాముకాట్లు విషం ప్రమాదం లేని మామూలు గాయాలే. సాధారణ చికిత్స తీసుకుంటే నయమవుతాయి. పాముల కన్నా చాలామంది షాక్‌తోనే ప్రాణం మీదకి తెచ్చుకుంటారు. ఇంట్లోవారు ధైర్యం చెప్పడానికి బదులు ఏడిస్తే బాధితుడు భయాందోళనకు గురై పరిస్థితి ఆందోళనకరంగా మారుతుంది.

ఇలా చేయకూడదు..

పాము కాటు వేయగానే కొందరు ఆ గాయాన్ని మరింతగా కోస్తే రక్తంతో పాటు విషం వచ్చేస్తుందని కత్తితో, బ్లేడుతో గాటు పెడతారు. అలా చేయవద్దు. ఒక్కోసారి పాముకాటు కన్నా ఈ ఆ గాయం ప్రమాదకరంగా మారవచ్చు.

పాములు–విషప్రభావం

కట్ల పాము: ఇది కాటేసిన క్షణాల్లోనే విషం రక్తకణాల్లో కలుస్తుంది. వెంటనే ఆస్పత్రిలో చేర్పించాలి

నాగుపాము: ఇది కాటేసిన 15 నిమిషాల్లో శరీరంలోకి విషం ఎక్కుతుంది.

రక్తపింజర: ఇది కాటేసిన రెండు గంటల తర్వాత విషం శరీరంలోకి ఎక్కుతుంది.

జెర్రిపోతు, నీరుకట్టు: ఇవి కాటేసినా విషం ఉండదు. అయితే ఆస్పత్రిలో చికిత్స అవసరం.

అందుబాటులో యాంటీ వీనమ్ ఇంజక్షన్లు



జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో యాంటీ స్నేక్ వీనమ్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో సీహెచ్‌సీలో సగటున 20 ఇంజక్షన్లు, ఏరియా, డిస్ట్రిక్ట్ ఆస్పత్రిలో 30 వరకు ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రధానంగా పాము కాటుకు గురైన వ్యక్తి ఆందోళన, భయం చెందకుండా నిర్భయంగా ఉండాలి. కరిచిన వెంటనే ముందుగా గాయంపై భాగాన్ని వస్త్రంతో గట్టిగా లాగి కట్టి ఉంచాలి. వెంటనే దగ్గరలోని ఆస్పత్రిలో ప్రథమ చికిత్స తీసుకోవాలి. గాయాన్ని బట్టి రెండుసార్లు స్నేక్ వీనమ్ డోస్ తీసుకుంటే ఎటువంటి ప్రమాదం ఉండదు.

– శ్రీనివాస్, ఆస్పత్రి సర్వీసుల జిల్లా సమన్వయకర్త–డీసీహెచ్‌ఎస్

పలు రైళ్ల ఆలస్యం

తాటిచెట్లపాలెం: గమ్యస్థానాలకు చేరుకోవలసిన పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నందున అక్కడ నుంచి బయల్దేరే రైళ్లు రీ షెడ్యూల్ చేసినట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు.

- శనివారం మధ్యాహ్నం 12.20 గంటలకు బయల్దేరాల్సిన సంత్రగచ్చి–సికింద్రాబాద్(07224) సమ్మర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ 4 గంటలు ఆలస్యంగా సాయంత్రం 4.20 గంటలకు బయల్దేరింది.
- శనివారం మధ్యాహ్నం 12.40 గంటలకు బయల్దేరాల్సిన హౌరా–తిరుపతి (20889) హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ సుమారు 2 గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 2.55 గంటలకు బయల్దేరింది.
- శనివారం మధ్యాహ్నం 1.05 గంటలకు బయల్దేరాల్సిన హౌరా–ఎస్ఎంవీటి బెంగళూరు(06586) సమ్మర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ సుమారు 6.30 గంటలు ఆలస్యంగా రాత్రి 7.30 గంటలకు బయల్దేరింది
- శనివారం మధ్యాహ్నం 2.55 గంటలకు బయల్దేరాల్సిన హౌరా–ఎర్నాకుళం (22877) అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ సుమారు 2 గంటలు ఆలస్యంగా సాయంత్రం 5 గంటలకు బయల్దేరింది.
- శనివారం సాయంత్రం 5.25 గంటలకు బయల్దేరాల్సిన కన్యాకుమారి–డిబ్రూఘడ్ (22503) ఎక్స్‌ప్రెస్ సుమారు 2 గంటలు ఆలస్యంగా రాత్రి 7.15 గంటలకు బయల్దేరింది.

ఏయూపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్



సాక్షి, విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయంపై అసత్య ప్రచారాలు చేయడం, అసత్య కథనాలు ప్రచురించడం మానుకోవాలని రిజిస్ట్రార్ ఎం. జేమ్స్ స్టీఫెన్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఏయూలో కీలక దస్త్రాలు మాయమయ్యాయంటూ ఓ పత్రికలో ప్రచురితమైన కథనాన్ని ఆయన ఖండించారు. ఐదేళ్లుగా ఏయూకు సంబంధించిన ఫైళ్లను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్సిటీ ఉపకులపతి తన వద్ద ఎటువంటి ఫైళ్లను ఉంచుకోలేదని స్పష్టం చేశారు. వీటిని వర్సిటీలో డిప్యూటీ రిజిస్ట్రార్ స్థాయిలో ఉండే ఉపకులపతి సెక్రటరీ పరిశీలన చేసి పరిరక్షిస్తున్నారని తెలిపారు. ప్రతీ సెక్షన్ నుంచి వచ్చిన ఫైళ్లను పరిశీలించి, తిరిగి క్రమపద్ధతిలో అదే సెక్షన్‌కు పంపించడం జరుగుతుందన్నారు. ఇదే విధంగా రిజిస్ట్రార్ కార్యాలయంలో సైతం ఫైళ్ల నిర్వహణ ఉంటుందన్నారు. ఏయూ వీసీ, రిజిస్ట్రార్‌లు భాగం చేస్తూ ఫైళ్లు మాయమయ్యాయంటూ కథనాలు ప్రచురించడం సమంజసం కాదన్నారు. ఇటువంటి కథనాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, వందేళ్ల చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఏయూపై దురుద్దేశపూర్వకంగా ఇటువంటి కథనాలు ప్రచురిస్తున్నారనే సందేహం కలుగుతుందన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్‌గా ఏయూలో ప్రతీ ఫైల్ ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తూ సంబంధిత సెక్షన్లలో భద్రంగా ఉన్నాయని స్పష్టం చేస్తున్నానన్నారు. ప్రజలు ఇటువంటి అసత్య కథనాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన


జాబ్‌మేళాకు హాజరైన ముస్లిం యువత

సీతంపేట: ముస్లిం ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అక్కయ్యపాలెం షాదీఖానా కల్యాణ మండపంలో జరిగిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. విశాఖ ముస్లిమ్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ అల్ హజ్ రహమతుల్లాహ్ బేగ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో మెగా జాబ్‌మేళా నిర్వహించామన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్హతలు కలిగిన వారి అర్హత బట్టి పలు కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించామన్నారు. జొమాటో, కె.ఎల్.గ్రూప్, ఐఎఫ్‌బీ, అమెజాన్ తదితర 10 కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలో బొల్లినేని మెడ్ స్కిల్స్ నుంచి వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారితో పాటు 190 మంది ఉద్యోగాలు పొందారు. ప్రతినిధు లు ఎం.ఎ.రజాక్, అహ్మద్ అలీ, అహ్మద్ షరీఫ్, ఎం.ఎస్.బేగ్, అస్లం, మునీర్ బాబా, హైదరలీ సింకా పాల్గొన్నారు.

జిల్లాలో హాకీ అభివృద్ధికి కృషి

- రాష్ట్ర హాకీ అసోసియేషన్ ట్రెజరర్ థామస్ పీటర్
- ముగిసిన హాకీ వేసవి శిక్షణ శిబిరం

యలమంచిలి: ఉమ్మడి విశాఖ జిల్లాలో హాకీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర హాకీ అసోసియేషన్ ట్రెజరర్ థామస్ పీటర్ అన్నారు. యలమంచిలి పట్టణం రాజీవ్ క్రీడా మైదానంలో యలమంచిలి హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న హాకీ వేసవి శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హాకీ సహాయ కార్యదర్శి రవిరాజ్‌తో కలసి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి శిక్షణ పొంది హాకీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. నెల రోజులుగా ఇక్కడ జరుగుతున్న హాకీ వేసవి శిక్షణ శిబిరంలో క్రీడాకారులు తర్ఫీదు పొంది మంచి ప్రతిభను కనబరిచేలా స్థానిక అసోసియేషన్ కోచ్‌లు, సీనియర్ హాకీ క్రీడాకారులు, సంఘ సభ్యులు సహాయ సహకారాలతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా హాకీ రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ యలమంచిలి పట్టణంలో హాకీ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో హాకీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. వేసవి శిక్షణ ద్వారా క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నామన్నారు. కోచ్‌ల సూచనలు, సలహాలతో హాకీ క్రీడలో మరింత సత్తా చాటి, రాబోయే స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ చూపడానికి సన్నద్ధం చేస్తామన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో నిర్వహించిన హాకీ పోటీల్లో బాల బాలికలకు బహుమతులు, షీల్డ్‌లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొఠారు నరేష్, ట్రెజరర్ నరసింగరావు, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, జిల్లా సహాయ కార్యదర్శి వేగి కృష్ణ, వేణి, యమున, సుభాషిణీ, ఏబీఎల్ రాజు, కే విశ్వనాథ్, జిల్లా కోచ్‌లు రమేష్, నాగమణి, హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

క్లర్క్ నుంచి లెఫ్టినెంట్ స్థాయికి..

పట్టుదలతో పైకి ఎదిగిన పల్లెటూరి యువకుడు


కుటుంబ సభ్యులతో ఆనందం పంచుకుంటున్న లెఫ్టినెంట్ విజనగిరి గోవింద్



నర్సీపట్నం: సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడా యువకుడు. ఆర్మీలో ఉద్యోగం వచ్చిందని సంతృప్తి చెందలేదు. అందులోనే ఉన్నత స్థానానికి వెళ్లాలని నిరంతరం కష్టపడ్డాడు. పోటీ పరీక్షలు రాసి అనుకున్నది సాధించాడు. యువతరానికి ఆదర్శంగా నిలిచాడు. రావికమతం మండలం జెడ్.కొత్తపట్నం పంచాయతీ శివారు గంపవానిపాలేనికి చెందిన విజనగిరి గోవింద్ విజయప్రస్థానమిది. గోవింద్ పుట్టింది పల్లెటూరు అయినప్పటికీ తల్లిదండ్రులు రాజారావు, సత్యవతి ప్రోత్సాహంతో చదువుపై దృష్టి సారించారు. ప్రాథమిక విద్య గంపవానిపాలెం ప్రభుత్వ పాఠశాల, కొత్తకోట జూనియర్ కాలేజీలో ఇంటర్, బీకాం డిగ్రీ నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు. 2011లో కాకినాడలో నిర్వహించిన ఓపెన్ సెలక్షన్ ర్యాలీలో క్లర్క్‌గా సెలెక్ట్ అయ్యారు. భోపాల్‌లో ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీర్ సెంటర్‌లో ఏడాదిన్నర శిక్షణ పూర్తి చేసుకుని, అహ్మదాబాద్‌లో విధుల్లో చేరారు. 13 ఏళ్లుగా ఆర్మీలో సేవలు అందిస్తున్నారు. 2023 మార్చిలో ఎస్ఎస్‌బీ (సర్వీసెస్ సెలక్షన్ బోర్డు) బెంగళూరులో ఇంటర్వ్యూ నిర్వహించింది. ఈ ఇంటర్వ్యూలో 152 మంది పోటీ పడగా 8 మంది ఎంపికయ్యారు. ఈ ఎనిమిది మందిలో గోవింద్ ఒకరు. ఆఫీసర్స్ విభాగం క్లాసవన్‌లో స్పెషల్ కమిషన్ ఆఫీసర్ (లెఫ్టినెంట్)గా ఎంపికయ్యారు. బిహార్ రాష్ట్రం గయాలో ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్నారు. శిక్షణ అనంతరం తల్లిదండ్రులు, భార్య భవాని, పిల్లలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఇండియన్ ఆర్మీలో స్పెషల్ కమిషన్ ఆఫీసర్‌గా రాజస్థాన్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ఆరిలోవ: బీఆర్‌టీఎస్ రోడ్డులో శనివారం జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధురవాడ ప్రాంతం మారికవలసకు చెందిన పొట్నూరు కిశోర్(42) కిరాణా షాపులకు కారం పొడి, మసాలా పౌడర్ పొట్లాల పంపిణీ వ్యాపారం చేస్తుంటాడు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం షాపుల నుంచి డబ్బులు వసూలు చేయడానికి హనుమంతవాక మీదుగా బీఆర్‌టీఎస్ మధ్య లైన్‌లో ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. ఆ సమయంలో అడవివరం నుంచి హనుమంతవాక వైపు అదే లైన్‌లో ఎదురుగా బైక్‌పై వెళ్తున్న రవితేజ.. కిశోర్ బైక్‌ను ఢీకొట్టాడు. కిందపడిపోయిన కిశోర్ తలకు తీవ్రగాయాలై సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. రవితేజకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కేజీహెచ్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Affiliated to Dr. YSR UHS, APSAHP Council & Inter Boards
పారా మెడికల్ డైరెక్ట్ అడ్మిషన్లు
DDR COLLEGE
VISAKHAPATNAM
Best Job Guaranteed Bachelor & Diploma Courses
- MPHW/GNM
- DMLT/BSC MLT
- D.ANASTESIA/DIALYSIS
- D.CATHLAB
✓30 Years old campus
✓100% Thery and Practicals
✓Particals @ KGH ✓100% Placements
✓Best College in Vizag
Website : ddrgroupinstitutions.site
8919624744, 7989758868

26 Yrs Expertise
IIT & NEET Foundation
Classes 6th to 10th
CBSE Tuitions Available
VINEX TEAM
Dwarakanagar, Vizag, 9849498582

Education

■ Paramedical Science and Nursing Courses Admission open now Praveen Institute of Paramedical & sciences. Please Contact : M/s. S.R.Hospital, Near Rythu Bazar, Gopalapatnam, Vizag. Call : Mr. T.Srinivas, General Manager. Ph : 82979 52222 [V- 2587]

Real Estate

■ 1 రూపాయితో మీ ఫ్లాట్ సొంతం చేసుకోండి (100% లోన్) అనకాపల్లి నేషనల్ హైవేకి ఆనుకొని ఉన్న 70 ఎకరాల VMRDA అప్రూవల్ లేఅవుట్ నందు. ఫోన్ : 89676 48991 [V- 776865]

FLAT FOR SALE

■ 1450 Sft. East & West Facing Flats for sale in Akkayyapalem Near Maharani Parlour, Vizag - 16. Ph : 90307 77737, 88859 26926 [V- 2568]

■ 2BHK, 3BHK Flats for Sale in Bheemili. East & West Facing, Gated Community. Ph : 90592 22202, 98661 26295 [V- 776866]

■ కూర్మన్నపాలెం దువ్వాడ ఫ్లైఓవర్ బ్రిడ్జి యందు రామచంద్ర హోటల్ వెనుక ఆంజనేయరాజు ఉడా లేఅవుట్‌లో 1040 sft. 33 లక్షలు. లిఫ్ట్, కార్ పార్కింగ్ N/S/F 2 ఫ్లాట్స్ అమ్మకం కలవు. ఫోన్ : 96036 26627 [V- 0108]

HOUSE FOR SALE

■ Vuda 3 BHK Duplex Houses for Sale 2400 Sft. with Car Parking at Sujathanagar, Teachers Layout, Cont: 98482 15235, 0891-2558326. [V- 823802]

LAND FOR SALE

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 63094 13937 [V- 1988]

PLOT FOR SALE

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్ లేఅవుట్‌లో 40 Ft. BT రోడ్లు, డ్రైనేజి, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ।।గ।। ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ।।గ।।రూ. 6500/- లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1987]

■ గాజువాక 16 km దేశపాత్రునిపాలెం దగ్గరలో రెడ్ శాండిల్ మొక్కలతో చుట్టూ బౌండరీ మరియు ఆర్చితో 30 రోడ్స్‌తో 130 నుండి ప్లాట్స్ రూ. 6900/- మాత్రమే. ఫోన్ : 91542 33332 [V- 791082]

■ దువ్వాడ రైల్వేస్టేషన్‌కి 7 Kmలో VMRDA, 9లక్షలకే 116 గజాలు, 133, 150, 200 గజాలు మొత్తం 69 బిట్లు కలవు. EMI సదుపాయం కలదు. సంప్ర।। 73864 14017. [V- 786917]

■ 300 Sq.yds. Plot for sale Size 45x60 at Mudurthy near Munagapaka it is 11 KMs from Anakapalli & 8 KMs from Venkannapalem. Ph : 93928 43246 [V- 2560]

■ North Face Plot 311 Sqyds 40x70 @ Chandipuri Colony on 40 Feet Road, Prahaladapuram Gopalapatnam For Sale, Clear Title, No Brokers. Ph: 9959100999. [HA-213]

TO-LET

■ 2BHK, Ground Floor, MVP Colony, Sector-3, Flat No.180, Near Little Angle School, MVP Colony, Visakhapatnam. Ph: 99491 13729. [V- 786814]

■ 2BHK, 3rd Floor, Silver Spings Apartments, Flat No. 402, Main Road HDFC Building, Visalakshinagar, Visakhapatnam. Ph: 99491 13729. [V- 786815]

■ 3BHK 2500 Sq.Ft. 10-3-8, Vaisakhi Residency Flat No. 311, C-Block, Kailasameta, VSP - 530003. Ph : 98497 62666 [V- 786812]

TO-LET COMMERCIAL SPACE

■ 1250 Sft. commercial Space rednam Alcazar F-1 Opposite SBI Main Branch, Old Jail Road Junction. VSP - 530002, Ph : 98497 62666 [V- 786811]

Services

BUSINESS OFFER

■ ICF Corporation Provide. Agri, Business,Personal, Property Loans, Agents & DMA Req Good Salary & Commission. Call : 8295642391 [H-189663]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 12047]

MARRAGE SERVICES

■ సాయిశృజన మ్యారేజ్ బ్యూరో, రెడ్డి సంబంధాలు మరియు ఇతర కులాల పెళ్లి సంబంధాలు కోసం సంప్రదించండి. ఫోన్ : 90197 11330 [V-786881]

www.sakshi.com

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని।।ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2580]

Wanted

■ స్కూలులో (1) పూర్తి రోజు బాత్‌రూమ్‌లు కడిగే ఆడ మనిషి (2) పిల్లలను చూసేందుకు, తుడవడం వంటి పనులకు ఆడ పనిమనుషులు / ఆయాలు కావలెను. ఉ. 8 నుండి సా. 6 వరకు. తగిన జీతం, పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ. సౌకర్యం. వన్ వరల్డ్ స్కూలు, లాసన్స్ బే కాలనీ, పెద్ద వాల్తేర్. ఫోన్ : 98482 37187, 93920 01001 [V- 12198]

■ వైజాగ్‌లో 20 సంవత్సరాల బిజినెస్ ఉన్న ప్రముఖ సంస్థకు కొత్త Branches ప్రారంభిస్తున్న సందర్భంగా 30 మంది MF, House Wifes, Rtd. Persons, Managers గా కావలెను. Attractive Sal + Incen కలదు. ఫోన్ : 95500 97707 [V- 12196]

■ చేతిలో సెల్‌ఫోన్ వున్న ప్రతీ ఒక్కరికి అద్భుత ఆదాయం. Work from Home, స్టూడెంట్స్, నిరుద్యోగులు, మహిళలు, రిటైర్డ్ ఉద్యోగస్తులకు, నెట్‌వర్క్ మార్కెటింగ్ లీడర్స్‌కు. పార్ట్ & ఫుల్ టైం, 20,000/- నుండి 30,000/- శాలరీ + ఇన్సెంటివ్. పూర్తి వివరాలకు సంప్రదించండి. ఇండియా అడ్వర్‌టైజింగ్ సర్వీసింగ్ : 90634 32247 [V- 0154]

■ Wanted 5th to 7th Telugu Teacher, 3rd Std EM Teacher for Maths & Telugu. Wonworld School, Lawsonsbay, Peddawaitair, VSP. Ph : 98482 37187, 93920 01001 [V- 12197]

■ Fresh Choice కంపెనీలో ఆటో డ్రైవింగ్ లైసెన్స్ కలిగియున్న Salesman కావలెను. ఫోన్ : 77383 51695 [V- 12191]

■ గ్రీటింగ్ & గిఫ్ట్ షాపులో పనిచేయుటకు -2 లేడీస్, 20 సంవత్సరాల లోపువారు కావలెను. జీతం : 8,000/- నుంచి 15,000/- వరకు. టైం : 9AM to 7PM, సిరిపురం. ఫోన్ : 89787 57575 [V- 786883]

■ ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు అసిస్టెంట్‌గా పనిచేయుటకు 30 సం।।ల లోపు గల మహిళలు కావలెను. అనుభవం అవసరం లేదు. జీతం : 18,000/- అర్హత : ఇంటర్. ఫోన్: 77801 53291 [V- 786882]

■ Wanted Teachers: Higher Classes: Maths, Physical Science, Telugu, SPRINGDALES HIGH SCHOOL, New Gajuwaka, Cont: 98481 99867. [V- 823801]

■ ఆయా కావలెను. స్కూల్‌నందు పనిచేయుటకు 45 సం।। లోపు గల ఆడమనిషి స్కూల్‌కు ఆయాగా కావలెను. అడ్రస్ : N.T. స్కూల్, అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు దగ్గర, విశాఖపట్నం-16. ఫోన్ : 96521 62288 [V- 2588]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్ : 92462 34599 [V- 0138]

■ Wanted Jobs Available for 10th, Inter, ITI, Degree, B.Tech, P.G. Permanent Post. Cont: 93810 33566, 94922 36560 [V- 786817]

■ ప్రియాంకాస్ విద్యోదయ హైస్కూల్ నీలమ్మ వేప చెట్టు, వైజాగ్ దగ్గర పనిచేయుటకు DTP ఆపరేటర్, సెక్యూరిటీగార్డ్స్, బస్సు క్లీనర్లు వెంటనే కావలెను. ఫోన్ 91775 98989, 91779 09966. [V- 9829]

■ SBI లైఫ్‌లో అడ్వైజర్స్ / సేల్స్ మేనేజర్స్ M/F కావలెను. ఎక్స్‌ట్రా ఇన్‌కమ్ కొరకు. Rtd. Govt., Pvt. ఎంప్లాయిస్, బిజినెస్ పర్సన్స్, H.వైఫ్స్. 5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ఫ్రీ. 90522 16662 [V- 2559]

■ కావలెను. హైదరాబాద్ ఆప్త హోమ్ కేర్ Exp కేర్ టేకర్స్ కావలెను. 45సం।। లోపు ఆడ మగ జీతం 18-20వేలు భోజన వసతి కలదు. 9381848549 [G-2434]

■ అన్‌లోడర్స్ పురుషులు కావలెను. 8గం।। డ్యూటి వయస్సు: 25-45సం।। ఆధార్‌కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచి జీతం+ ESIC+PF కలవు. 9100028528, 7396128206 [G-2106]

■ ఒమేగాహోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, వంట/ఇంటి పనికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 20K. Ph: 8977639622, 8977639663 [HA-197]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ ఎలిశావనగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నిచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

అనకాపల్లి	:9010546644
యలమంచిలి	:9951602901
చోడవరం	:9010210265
నర్సీపట్నం	:9010234557
పాడేరు	:9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం